# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 74 | వరంగల్ | ఆదివారం, 30 నవంబర్ 2025 | పేజీలు : 03




## పక్కాగా అభ్యర్థుల ప్రచార ఖర్చు నమోదు


- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

2

# బోనికొట్టిన కాంగ్రెస్

## బాలాజీ నగర్ తండాలో ఏకగ్రీవ విజయం

**పాలకుర్తి వాణి, రాయపర్తి :** పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసింది. బాలాజీ నగర్ తండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మోహన్ లాల్ ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు చేయడంతో, ఆయన పదవి ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీకే దక్కింది. దీంతో స్థానికంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.ఏకగ్రీవ విజయం అనంతరం అభ్యర్థి మోహన్ లాల్ గారు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ ని అభినందించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి , గ్రామ అభివృద్ధికి కట్టుబడి ప్రజలు విశ్వసించిన బాధ్యతను మోహన్ లాల్ నెరవేరుస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.. రాయపర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతున్న సంకేతాలుగా ఈ ఏకగ్రీవ విజయం రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.





# బీజేపీ, బీఆర్ఎస్‌లకు షాక్..!

- కాంగ్రెస్ వైపు వెళ్తున్న నేతలు
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో చేరికలు
- బలం పెరుగుతున్న కాంగ్రెస్

స్థానిక సంస్థల ఎన్నికల్లో పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాలకు తోడు, పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి తోడబడుతున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సారధ్యానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు చేరుతున్నారు. - పాలకుర్తి వాణి, తొర్రూరు

3 లో


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# పక్కాగా అభ్యర్థుల ప్రచార ఖర్చు నమోదు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**పాలకుర్తి వాణి, జనగామ:** గ్రామ పంచాయతీ ఎన్నికల పోటీ లో నిలిచే అభ్యర్థుల ఖర్చులను నిర్ణీత ఫారంలో జాగ్రత్త గా నమోదు చేయాలనీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.అభ్యర్థుల ప్రచార ఖర్చు నమోదు చేసే అంశం పైన వ్యయ పరిశీలకులు జయశ్రీ, ఎక్స్పెండిచర్ మానటరింగ్ నోడల్ ఆఫీసర్ కోదండ రాములు, మండల వ్యయ పరిశీల కులు, అన్ని మండలాల ఎంపీడీఓలతో మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ శనివారం రివ్యూ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నిక ల్లో అభ్యర్థులు ఎంత మేరకు ఖర్చు పెట్టాలానే అంశం మీద పూర్తి గా ఎంపీడీఓలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫైనల్ గా పోటీ లో ఉండే అభ్యర్థులు కు ఇచ్చిన ఎన్నిక ల వ్యయముల ఖాతా నిర్వహణ రిజిస్టర్ లో పొందుపరిచిన ప్రొఫార్మా 1,2,3 లలో నమోదు అయిన ఖర్చు వివరాలని వ్యయ పరిశీలకులు పక్కాగా చెక్ చేయాలన్నారు.



# టీఆర్టీఎఫ్ నూతన జిల్లా కమిటీ ఎంపిక

**పాలకుర్తి వాణి, మహబూబాబాద్:** టీఆర్టీఫ్ జిల్లా స్థాయి కౌన్సిల్ సమావేశము స్థానిక మహ బూబాబాద్ పట్టణం లోని గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ లో నిర్వహించారు. జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా సత్యనారాయణ వత్నాల, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య కిరణ్ సింగ్ నాయక్ ని చీఫ్ పాటర్న్ గా లక్కిరెడ్డి సంజీవరెడ్డి నియమించారు. కార్యక్రమంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కన్వీనర్ విష్ణుమూర్తి , అసోసియేట్ ప్రెసి డెంట్ రాములు నాయక్ , రాష్ట్ర నాయకులు ఎల్ నరేందర్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, నాయకులు భూక్య సక్రు నాయక్, జి రత్తు నాయక్, బోడ భాస్కర్ నాయక్, శ్రీ వాసం నాగేశ్వరరావు, డిఎస్ కిషన్ నాయక్, బి. రామారావు , టీ. రంగారావు, మహిళా సీనియర్ ఉపాధ్యాయురాలు జీ వసంత, బి. జయ, జి.ర వీందర్ నాయక్, ఏ. రవి, బి.రవీందర్ నాయక్, బి.మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# భాజపాలో చేరిన నాయకులు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈరవెన్నుగ్రామ మాజీ సర్పంచ్ ముస్కు చంద్రబాబు తోపాటు శాతాపురం దుబ్బ తండాకు చెందిన గుగులోతు రవీందర్, కొంతమంది కాంగ్రెస్ నాయకులు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ , జిల్లా నాయకులు దొంగరి మహేందర్ ల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షులు చౌడ రమేష్ , రాష్ట్ర నాయకులు దశమంత్ రెడ్డి, కేవీఎల్ న్ రెడ్డి మాట్లాడుతూ.. మరికొన్ని గ్రామాల నుండి కూడా పార్టీలో చేరడానికి నాయకుల సిద్ధంగా ఉన్నారని వారిని ఆహ్వానించి పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలన్నారు. మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, కాసోజు సమ్మ య్య చారి, తాజా మాజీ ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, మాజీ ఎంపీటీసీ అనుముల ఎల్లయ్య, సుధాకర్, ఉప్పలయ్య, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి
# గంట రవికుమార్ వినతి

**పాలకుర్తి వాణి, కాజీపేట :** వరంగల్ నుండి హై దరాబాద్ వరకు పుష్‌పుల్ రైలు సర్వీసును ప్రారం భించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ కోరారు. ప్రయాణికుల సౌకర్యం కొరకు బోగీల సంఖ్యను పెంచాలని కోరారు. పుష్‌పుల్ రైలు వరంగల్ నుండి ప్రారంభిస్తే వేలాదిమంది ప్రయాణికులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాగే, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రైల్వే ట్రాక్ ల పైకి చేరుకున్న భారీ నీటి గురించి, శిథిలావస్థకు చేరిన జీఆర్పీ పోలీస్ స్టేషన్ మర మ్మతు చేయాలని కోరారు.

## ఈరవెన్ను సిపిఎం సర్పంచ్
# అభ్యర్థిగా తాటికాయల జానీ



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** పాలకుర్తి మండ లంలోని ఇరవెన్ను గ్రామంలో నిర్వహించిన సిపిఎం పార్టీ సమావేశానికి సాయిలు అధ్యక్ష తన వహించగా, సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక ఎన్నికలపై సమీక్షిస్తూ మాట్లాడారు. సమావేశంలో సిపిఎం ఇరవెన్ను గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాటికాయల నానిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో పార్టీ గ్రామ కార్యదర్శి ఎదునూరి మదార్ ,మాసంపల్లి నాగయ్య, పార్టీ సభ్యులు మహ మ్మద్ అఖిల్ పాష ,తాటికాయల అనిల్, దేవా, కొంతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు .

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో
# కార్మెల్ విద్యార్థుల సత్తా




**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు మరోసారి చిచ్చరపిడుగుల వలే సత్తా చాటారు. జనగామ లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో ఏకంగా ప్రథమ, ద్వితీయ స్థానాలను గెలుచుకున్నారు. కీర్తి, హర్షిత 8 వ తరగతి విద్యార్థులకు ప్రథమ బహుమతులు, కే శరణ్య తొమ్మిదవ తరగతి ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అదనపు కలెక్టర్ పింకుష్ గోయల్ చేతుల మీదుగా బహుమతులు అందు కున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ ఎలిజి బెత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి టీచర్ వంశీ, రజిత, హరి, బావని టీచర్ పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ





**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** తెలంగాణలో జర గబోయే రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జనగామ జిల్లా పాలకుర్తి లో నిర్వహించిన ఎన్నికల నిర్వహణ కొరకు ప్రిసైడింగ్ అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ పరిపాలన అధికారి వేదవతి మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే అధి కారులు క్రమశిక్షణతో విధిగా బాధ్యతలు నిర్వహి స్తూ ఎన్నికలను సజావుగా జరపాలని కోరారు. సాధారణ ఎన్నికలలో పాలకుర్తి మండలంలో 52845 మంది ఓటర్లు ఓటు హక్కు వినియో గించుకోబోతున్నారూ వారి కొరకు మూడవ విడత ఎన్నికలు నిర్వహించబడునని తెలిపారు. 38 పోలింగ్ కేంద్రాలలో 336 పోలింగ్ స్టేషన్ల ను ఎంపిక చేయడమైనదని అన్నారు. ఈ కా ర్యక్రమంలో ఎంపీఓ శ్రీనాథ్ రెడ్డి, సూపర్డెంట్ రవీందర్, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌లకు షాక్..!

- కాంగ్రెస్ వైపు వెళ్తున్న నేతలు
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో చేరికలు
- బలం పెరుగుతున్న కాంగ్రెస్



**పాలకుర్తి వాణి, తొర్రూరు :** స్థానిక సంస్థల ఎన్నికల్లో పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాలకు తోడు, పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి తోడబడుతున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సారథ్యానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు చేరుతున్నారు. గోపాలగిరిలో బీజేపీ, బీఆర్ఎస్‌కు భారీ దెబ్బ, తొర్రురు మండలంలో కాంగ్రెస్ పక్షం బలపడింది. తొర్రురు మండలం గోపాలగిరి గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మరపు యకయ్య, బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మరపు వెంకన్న, మాజీ వార్డు సభ్యులు ధర్మరపు మహేష్, ధర్మరపు నరేష్, SK యాకుబ్ పాషా, మహిళా నాయకులు ధర్మరపు విజయ, అనూష ఆ పార్టీలకు రాజీనామా చేసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పాలకుర్తి మండల కేంద్రంలో దేవరుప్పుల మండలం లక్ష్మణ్ తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు 15 మంది తమ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో నూతనంగా చేరిన నేతలకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత తమను ఆకట్టుకుందని, అందుకే ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నట్టుగా తెలిపారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు, కొత్తగా చేరిన నాయకులు చురుకుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువగా సేవలందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.











# మంత్రులతో ధన్వంతి దంపతుల భేటీ

**పాలకుర్తి వాణి, జనగామ : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి వరంగల్ ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని జనగామ డీసీసీ అధ్యక్షులు ధన్వంతి లకావత్, పీసీసీ సభ్యులు వైద్యులు లక్ష్మీ నారాయణ నాయక్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పీఠం దక్కడంపై వారికి కృతజ్ఞతలు చెప్పి శాలువాతో సత్కరించారు. దంపతులు ఆశీర్వాదాలు అందుకున్నారు. సమకాలిన రాజకీయ అంశాలపై కాసేపు సమాలోచనలు చేశారు.**





## ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను
# వెంటనే నమోదు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ధాన్యం విక్రయించిన రైతు వివరాలను వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల, వేలేరు లలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఎంతమంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశారని, ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ట్యాబ్ లో ఎందుకు ఎంట్రీ చేయలేదని కలెక్టర్ నిర్వాహకులను అడిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎన్ని గన్నీ సంచులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను కలెక్టర్ అడిగారు. కొనుగోలు కేంద్రాలలో రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కాంటా పూర్తయిన వెంటనే ట్యాబ్ లో రైతు వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లో చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్ల భాషను మరింత మెరుగు పర్చుకోవాలని హనుమకొండ



జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం వేలేరులోని ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా 6, 7 తరగతులను, ప్రాథమిక పాఠశాలలోని మూడో తరగతి ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల భాషను విద్యార్థులు తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. అలాగే, వేలేరు తహసిల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సాదా బైనామా దరఖాస్తులు, సాధారణ ఫైళ్లు, పిఓటి, భూభారతి దరఖాస్తులు, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి తహసిల్దార్ కోమి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంఈఓ చంద్రమౌళి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341